క్లుప్తంగా

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



నిజామాబాద్‌నాగారం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు సూచించారు. నగరంలోని అర్సపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలోని పిల్లలతో కలిసి ముచ్చటించారు. అర్సపల్లి, అంబేడ్కర్ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలలను సైతం తనిఖీ చేశారు. సారంగపూర్ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. అడిషనల్ కమిషనర్ శంకర్, ఉద్యోగులు ఉన్నారు.

ఎఫ్‌పీవోలకు కేంద్రం అండ



సుభాష్‌నగర్: కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్‌పీవో) బ్యాంకు గ్యారెంటీ లేకుండా పరిశ్రమల యంత్రాలు తీసుకోడానికి అండగా నిలుస్తామని ప్రకటించడంపై బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని, పదేళ్లలోనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు.

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలి




నిజామాబాద్‌అర్బన్: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలి మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30ఏళ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చింది అన్నారు. వచ్చే నెలాఖరులో సుప్రీం కోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉందన్నరు. జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్, జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, మానికొల్ల గంగాధర్, భూమయ్య, రొద్ద ప్రవీణ్, యమున, సత్తెక్క తదితరులు పాల్గొన్నారు

తెయూకు రూ.200 కోట్ల నిధులు ఇవ్వాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలని తెయూ పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. తెయూ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో వర్సిటీకి రూ.200 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నాయకులు రవీందర్, అక్షయ్, రామకృష్ణ, అర్జున్, రాకేష్, సాయికృష్ణ, సాయిప్రకాష్, మన్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎంపీ క్షమాపణ చెప్పాలి



ఖలీల్‌వాడి: జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు నిధులు తీసుకురాని ఎంపీ అర్వింద్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్‌చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. జిల్లా ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించినా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ పార్లమెంట్‌లో నోరు మెదపకపోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. నాయకులు కటారి రాములు, నాయక్ వాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

డంప్ చేసిన ఇసుక వేలం

రుద్రూర్: పోతంగల్ మండల శివారులోని వీరభద్ర మందిరం సమీపంలో ఉన్న ఇసుక డంప్‌ను బుధవారం రెవెన్యూ అధికారులు వేలం నిర్వహించారు. పోతంగల్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లేష్ సమక్షంలో నిర్వహించిన వేలంపాటకు పలువురు ఔత్సాహికులు హాజరయ్యారు. రూ.26 వేలకు గంగాధర్ అనే వ్యక్తి ఇసుక డంప్‌ను దక్కించుకున్నారు.

పారిశుధ్యంపై పట్టింపేది!

- రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో అధ్వానంగా పరిసరాలు
- పట్టించుకోని అధికారులు





ముత్తకుంట గ్రామంలో అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ.. లింగితండా గ్రామంలో..

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు పరిసరాలను శుభ్రం చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం స్పెషల్ అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో పర్యవేక్షణ లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సీసీ డ్రెయినేజీలు నిర్మించలేదు. దీంతో వర్షాలకు మట్టి డ్రెయినేజీలు నిండి, నీరు రోడ్లపై పారుతుంది. పారిశుధ్య సిబ్బంది డ్రెయినేజీలలో చెత్తను సకాలంలో తీయకపోవడంతో నీటి పారకం నిలిచి పోతుంది. అలాగే గ్రామాల్లోని రోడ్లపక్కన చెత్తాచెదారం రోజుల తరబడి పేరుకుపోతున్నా, జీపీ కార్మికులు తొలగించడం లేదు. దీంతో గ్రామాల్లోని పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ప్రస్తుత వర్షకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని రూరల్ మండల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచులు, పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఆయా అధికారులకు అదనపు బాధ్యతలు కూడా ఉండటంతో గ్రామాల్లో పర్యవేక్షణ కొరవడుతోంది. ఈక్రమంలో ఆయా గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులతోపాటు కార్యదర్శులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధికారులు శ్రద్ధ వహించాలి..

గ్రామాల్లో సర్పంచులు, పరిషత్ సభ్యులు పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. కానీ అధికారులు సరిగా పర్యవేక్షణ చేయకపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఇప్పటికై నా అధికారులు స్పందించి గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

–బాదావత్ రాజు, లింగితండా

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, ప్రధాని నరేంద్రమోదీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గంధమాల నాగభూషణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సంగెం కిష్టయ్య, సీనియర్ నాయకులు నర్సయ్య ఆధ్వర్యంలో వారు 'హలో మాదిగ–చలో ఢిల్లీ' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్‌రమేష్ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 10, 11వ తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం 'హలో మాదిగ – చలో ఢిల్లీ' మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.నాయకులు నర్సయ్య, మల్లాని శివ, లింగం, గంగారం, దాసు, సాయన్న, శ్రీనివాస్, యాదగిరి, మల్లేష్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కేజీబీవీల్లో కనీస వేతనాలు అమలు చేయాలి

సుభాష్‌నగర్/ఖలీల్‌వాడి: కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కేజీబీవీల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. నెల రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఛలో హైదరాబాద్ నిర్వహిస్తామన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారని తెలిపారు. సిబ్బంది, నాయకులు ఈశ్వరి, హేమలత, సుమలత, స్వరూప, మోతి, ఉమా, సుచేంద్ర, స్వర్ణలత, విజయలక్ష్మీ, అనురాధ, జ్యోతి, సంధ్య, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంక్షిప్తం

జీపీ కార్యదర్శికి సన్మానం



సిరికొండ: సిరికొండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వినీల్‌ను బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. వీడీసీ చైర్మన్ జలంధర్, వైస్ చైర్మన్ రామలింగం, వినోద్, ప్రశాంత్, ఒడ్డెన్న, రాజలింగం, రాజగంగారం, లక్ష్మీనర్సయ్య, గంగాధర్, మోహన్, పెంటయ్యగౌడ్, దాసు, రాజు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా ప్రకాష్, కార్యదర్శిగా ప్రభు, క్యాషియర్‌గా శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారుడిగా ఇమామ్, సభ్యులుగా శ్రీనివాస్, రవిందర్, గవాస్కర్, ఊశన్న, నవీన్, గంగారెడ్డి, బాలయ్య, నరేందర్, బాలకిషన్, సాయన్న, గంగారం, సాయన్న, చిన్న గంగాధర్, భాస్కర్, రమేష్‌లు ఎన్నికయ్యారు. చైర్మన్‌ను సభ్యులు సన్మానించారు.

హాకీ అకాడమీకి ఎంపిక



సిరికొండ: రాష్ట్ర హాకీ అకాడమీకి తూంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఎస్‌కె అర్బాస్ ఎంపికై నట్లు పీడీ నాగేష్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్ లావణ్య, వీడీసీ సభ్యులు, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, కార్యదర్శి రమణ అభినందించారు.

టీఎంఎస్‌టీపీ సంఘానికి రాజీనామా

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పదిమంది టీఎంఎస్‌టీపీ ఉపాధ్యాయ సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీల విషయంలో టీఎంఎస్‌టీపీ సంఘం పూర్తిగా విఫలం అయిందని వారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో సంఘం విఫలం అయినందుకు రాజీనామా చేస్తున్నట్లు సైదులు, రవి, గంగాప్రసాద్, శాంత, అనిల్‌కుమార్, సాయికుమార్, కృష్ణ, రంజిత, అరవింద రావు, శ్రీనివాస్ ప్రకటించారు.

రాయల చంద్రశేఖర్‌కు ఘన నివాళి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్‌కు పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో బుధవారం రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి వారు పూలమాల వేసి, ఆయన పోరాటాలను కొనియాడారు. నాయకులు సాయాగౌడ్, గంగమల్లు, గంగారాం, నిఖిల్, రణ, సంతోష్, వినీత్, వీరయ్య, సాయిలు, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

28న మాదిగ విద్యార్థులకు సన్మానం

నిజామాబాద్‌నాగారం: వివిధ పరీక్షల్లో ప్రతిభ చాటిన మాదిగ విద్యార్థులకు మాదిగ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యాక్రమం ఏర్పాటు చేసినట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుడ్ల రాములు, కేశపురం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఓల్డ్ అంబేడ్కర్ భవన్‌లో ఈనెల 28న కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు మార్కుల వివరాలతో 8919277100 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

లీకేజీలను అరికట్టాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలో మంచినీటి పైప్ లైన్ల లీకేజీల కారణంగా నీరు వృథాపోతుందని, వెంటనే మున్సిపల్‌అధికారులు స్పందించి లీకేజీలను సరిచేయాలని పర్యావరణ వే త్త, వైద్యుడు సు. దీర్‌సింగ్ కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. నగరంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. భూమన్న, నీలిరాం చందర్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని గణపతి ఆలయాల్లో బుధవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల శుభంకరోతి గణపతి ఆలయంలో, గాయత్రినగర్‌లోని సిద్ధివినాయక్ స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం, హారతి, గరిక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బోడ్డెమ్మ చెరువు వద్ద గల మహాగణపతి ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకం, గరిక పూజ సింధూరం సమర్పరణ చేశారు. భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఆలయ చైర్మన్ చిలుము భూషన్‌చారి, మచ్చ చంటయ్య, అర్చకులు రాజుశర్మ, సభ్యులు భూపాల్, మురళి, దాస్, ప్రవీణ్, భక్తులు పాల్గొన్నారు.



ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రుడెన్స్ ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా కాలనీలో శానిటేషన్ అధ్వానంగా మారుతుందని, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికుడు ఎంవీ నాగేశ్వరరావు ఆరోపించారు. ఈమేరకు ఆయన బుధవారం కలెక్టర్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆస్పత్రి యాజమాన్యం కనీస పార్కింగ్, డ్రెయినేజీలను ఏర్పాటు చేయడంతో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

రైల్వేస్టేషన్‌లో ఫోన్లు పోతే ఫిర్యాదు చేయాలి



ఖలీల్‌వాడి: నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో రైలులో గాని ప్లాట్‌ఫాంపై ఫోన్ పోతే రైల్వే పోలీస్‌స్టేషన్‌లో గాని సీఈఐఆర్ ద్వారా ఫిర్యాదు చేయాలని రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. రైల్వే పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడారు. గత పది రోజుల నుంచి 11 సెల్‌ఫోన్లు రికవరీ చేశామన్నారు.

శిక్షా సప్తాహంలో ఆటల పోటీలు

వేల్పూర్: పాఠశాలల్లో శిక్షా సప్తాహ కార్యక్రమాలలో భాగంగా మూడవరోజు బుధవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. రామన్నపేట్, వేల్పూర్, పడగల్, పచ్చలనడ్కుడ, మోతె, కుకునూర్ తదితర గ్రామ పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల ఆటలు నిర్వహించారు.

క్రీడాకారులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్‌స్‌కు నిజామాబాద్‌కి చెందిన 21 మంది క్రీడాకారులు వివిధ కేటగిరిలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా వినాయక్‌నగర్‌లోగల బస్వాగార్డెన్‌లో బుధవారం క్రీడాకారులను తైక్వాండో చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య అభినందించారు. జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్ తదితరులున్నారు.

అక్రమ అరెస్టులు సరికావు

నిజామాబాద్‌అర్బన్: నిర్బంధాలు విద్యార్థి ఉద్య మాలను అపలేవని, నాయకులను అక్రమంగా అరె స్టు చేయడం సరికాదని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో నాయకులు రాజేశ్వర్, గణేష్‌లను పోలీసులు ముందస్తుగా ఇంటి వద్ద అరెస్టు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ నిర్బంధాలను ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని అన్నారు.

నేటి చిత్రం..

ప్రమాదకరంగా ఫ్యూజ్ బాక్స్

నగరంలోని బోధన్ బస్టాండ్ వెనకాల గల ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద మెట్లు దిగే మార్గంలో ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. కానీ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజుబాక్స్‌కి ఎలాంటి రక్షణ కవచం ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే అధికారులు కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తెరచిఉన్న ఫ్యూజ్ బాక్స్

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మానవత సదన్‌లో పిల్లలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్



నగరంలో కేక్‌కట్‌చేస్తున్న మేయర్ నీతూకిరణ్, బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్)/సిరికొండ/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డిచ్‌పల్లిలోని మానవత సదన్‌లో చిన్నారులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కేక్ కట్‌చేశారు. అనంతరం పిల్లలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. బాజిరెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో రాష్ట్రానికి కేటీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. సదన్ పిల్లలకు అన్నివిధాల అండగా ఉంటానన్నారు. నగరంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మేయర్ నీతూకిరణ్ కేక్ కట్‌చేసి, వేడుకలు నిర్వహించారు. నగర అధ్యక్షుడు సిర్ప రాజు, ప్రభాకర్‌రెడ్డి, సుజిత్ సింగ్‌ఠాకూర్, గాండ్ల లింగం, నీలగిరి రాజు, కార్పొరేటర్లు విక్రమ్ గౌడ్, ధర్మపురి, ఎనుగందుల మురళి, రేసు హనుమాండ్లు, యెండల ప్రసాద్, శంకర్, అర్జున్ రాథోడ్, సాదిక్, సాంబారి మోహన్, కృష్ణ, లక్ష్మీనర్సయ్య, పద్మారావు, దాసు, కుమార్, మధుకర్‌రావు, నరేష్‌నాయక్, ప్రేమ్‌దాస్, రాజు, హన్మంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అక్బర్, యూసుఫ్, రఘు, గీత, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, భూషణ్‌రెడ్డి, నర్సారెడ్డి, సాయిచరణ్, అన్సర్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



నిజామాబాద్ రూరల్: గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఇన్‌చార్జి ఎంపీడీవో మధురిమ అన్నారు. మండలంలోని మల్లారం, ధర్మారం, చక్రధర్‌నగర్ తండాల్లో బుధవారం ఆమె పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో వర్షాకాలం దృశ్య సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకు కోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లోని చెత్తను రోజువారిగా డంపింగ్‌యార్డుకు తరలించాలని అన్నారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మల్లారం గ్రామంలో నర్సరీని పరిశీలించి, లక్ష్యం మేర మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. ఎంపీవో ఇక్బాల్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించారు

నిజామాబాద్‌అర్బన్: కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించారని, నిధులు తక్కువగా కేటాయించడం సరికాదని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు నగరంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి బోడ అనిల్, నాయకులు దినేష్, సిద్దు, రాజేష్, సందీప్ పాల్గొన్నారు. అలాగే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,200	వెండి (కిలో)	90,000
22 క్యారెట్స్	66,600		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	25	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
జిర్రిసుకాయ	70	100	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	75	గోబిపువ్వు	60	80
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	60	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	80	120	చిక్కుడుకాయ	80	120
క్యాప్సికం	50	75			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: కల్కి-2898 2డీ(తెలుగు) - 10.50; డార్లింగ్(తెలుగు)-4.15 10.35; భారతీయుడు-2(తెలుగు)-7.15
- స్క్రీన్-2: భారతీయుడు-2(తెలుగు)-1.00; కల్కి-2898 2డీ(తెలుగు) -4.10, 7.25,10.40
- స్క్రీన్-3: కల్కి-2898 2డీ(తెలుగు) -1.10; భారతీయుడు-2(తెలుగు)- 10.30; డార్లింగ్(తెలుగు)-10.00,4.00, 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00,6.30; కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45; ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15
- స్క్రీన్-2: బాడ్‌న్యూస్(హిందీ)-10.45, 1.50,7.25,10.30; కిల్(హిందీ)- 4.55
- స్క్రీన్-3: ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15; డార్లింగ్(తెలుగు)-1.05,7.00,10.20; జెస్ట్ ఏ మినిట్(తెలుగు)- 4.25
- స్క్రీన్ -4: డార్లింగ్(తెలుగు)-10.40; ట్విస్టర్స్(ఇంగ్లీష్)-2.00 7.30; ది బర్డే బాయ్(తెలుగు)-4.50; పేక మేడలు(తెలుగు)-10.20

- దేవి: భారతీయుడు-2 (తెలుగు)
- నటరాజ్: క్రైమ్ రీల్ (తెలుగు)
- విజయ్: కల్కి-2898 ఏడీ(తెలుగు)